నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

కేజీబీవీని సందర్శించిన అధికారులు

- విద్యార్థిని ఘటనపై ఆరా

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న ఎమ్మార్వో శ్రీలత

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఆదివారం కోతి విద్యార్థిని తరమడంతో రెండంతస్థుల భవనంపై నుండి విద్యార్థిని పడిపోయి గాయాలపాలైన ఘటన విధితమే. ఈ విషయమై సోమవారం ఎమ్మార్వో శ్రీలత, ఎంఈఓ ఆనంద్ రావ్ విచారణ నిమిత్తం కేజీబీవీ పాఠశాలకు వచ్చి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయినులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. వీరి వెంట కాంప్లెక్స్ హెచ్.ఎం. కృష్ణాచారి, కస్తూర్బా ఉపాధ్యాయినులు, సీఆర్పీలు ఉన్నారు.

మా జాతిని గుర్తించండి

- సర్వేను బహిష్కరించిన గిరిజనులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మాట్లాడుతున్న గిరిజనులు

మండలంలోని పెద్ద దేవి సింగ్ తండాతో పాటు, పలు తండాలలో సోమవారం సోషల్ ఎకనామిక్స్ సర్వేను గిరిజనులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబాన్ సమాజ్ జాతికి చెందిన గిరిజనులకు ఇప్పటివరకు వారికి ఎస్టీ జాబితాలో చేర్చలేరని గత ప్రభుత్వాలు మతుర లంబాడాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినట్టు గుర్తుచేశారు. కాబట్టి ఇప్పుడు జరుగుతున్న కుటుంబ సర్వే లో మాకు గుర్తింపు కలిగించే వరకు ఈ సర్వేలకు మధుర లంబాడాలు సహకరించబోమని అన్నారు. మాకు ఇప్పటి వరకు ఎలాంటి గుర్తింపు లేదని వాపోయారు. సోషల్ ఎకనామిక్స్ సర్వే చేయడానికి తండా కి వెళ్లిన సబ్ కలెక్టర్ కిరణ్మయిను తమను మధుర లంబాడాలోకి చేర్చే వరకు సర్వేకు సహకరించబోమని తెలిపారు.

బాసర త్రిబుల్ ఐటీలో

విద్యార్థిని ఆత్మహత్య

- పెర్కిట్‌లో విషాదఛాయలు

నవతెలంగాణ-ఆర్మూర్



మృతి చెందిన స్వాతి ప్రియ

బాసరలోని త్రిపుల్ఐటీలో విద్యార్థిని సోమవారం ఆత్మహత్య చేసుకుంది. ఆమె స్వగ్రామమైన ఆర్మూర్‌లోని పెర్కిట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తిరుమల కాలనీకి చెందిన స్వాతి ప్రియ బాసర త్రిబుల్ ఐటీలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతుంది. చదువులో ముందు ఉండేవారని, ఆటల్లో సైతం చురుగ్గా పాల్గొనేదని స్థానికులు తెలిపారు. ఆమె ఆత్మహత్య వార్త స్థానికగా విషాదం నింపింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థిని తండ్రి రవీందర్, తల్లి ఉజ్వల. వీరికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు. పెద్ద కూతురు హైదరాబాదులో చదువుకుంటుంది. రెండో అమ్మాయి బాసరలో, మూడో అబ్బాయి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీలో చదువుతున్నారు.

పేదలనివాసాలకు

ఇంటినెంబర్, కరెంట్ మీటర్ ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

భిక్కనూర్ మండలం జంగంపల్లిలోని మల్లుస్వరాజ్యం కాలనీలో నివాసాలు ఏర్పాటు చేసుకొని రెండేండ్లుగా నివసిస్తున్న వారికి ఇంటి నెంబర్ కేటాయించి కరెంట్ మీటర్ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జంగంపల్లి గ్రామం మల్లు స్వరాజ్యం కాలనీ వాసులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2008లో పట్టాలు ఇస్తే ఇళ్ల స్థలాలు కేటాయించి లేఅవుట్ చేసినట్టు తెలిపారు. ఆర్థిక స్తోమత ఉన్న వారు ఇండ్లు నిర్మించుకున్నారని మిగతా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వారికి వెంటనే సౌకర్యాలు కల్పించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, నాయకులు పేరం నర్సవ్వ, నర్సింలు, శ్యామల, రమణ, కళావతి, అర్జున్, బాబ్జాన్, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు చదువుల పండుగ..

బాలోత్సవం

- విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, రాజ్యాంగ స్ఫూర్తి, శాస్త్రీయ ఆలోచనా దృక్పథం కల్పించడమే లక్ష్యంగా నిర్వహణ
- మోపాల్‌లోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్



ఏర్పాట్లు పూర్తయిన మోపాల్‌లోని ప్రెసిడెన్సీ స్కూల్

'ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. మానవీయ విలువలు, పరిశీలన స్వభావం పెంపొందించుకోవాలి. పిల్లల్లో అభిరుచులనూ, ఆసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణను ప్రోత్సహించి, సమాజానికి ఉపయోగపడే విద్య ఆడుతూ, పాడుతూ నేర్పాలి. మూఢనమ్మకాలు, మత్తు, అవినీతి, వివక్షత, కులమత వివక్షత నిర్మూళన తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన' కల్పించడమే లక్ష్యంగా 'బాలోత్సవం.. చదువుల పండగ' కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. పిల్లల్లో ఆసక్తి, సృజనాత్మకతను పెంపొందించేలా, సమాజ పట్ల విశాల దృక్పతం అలవర్చేలా జనవిజ్ఞాన వేదిక, మల్లుస్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేడు, రేపు (12,13 తేదీల్లో) మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ హై స్కూల్‌లో నిర్వహించనున్నారు. నిర్వహకులు ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు. తొలిరోజు ముఖ్య అతితులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. రెండో రోజు కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

మార్పు ఏదైనా మొదట పిల్లల నుండే రావాలి. ఆ ఆలోచన నుంచే బాలోత్సవం అంకురించింది. ఒక పక్క బాలల ప్రతిభా పాటవాలూ, శక్తి యుక్తులూ పెరుగుతున్నాయి. కొత్త రకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్, టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయి. మరోవైపు చూస్తే ఆటపాటలూ, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయి. పుస్తకాలతో కుస్తీ పాఠాలు, బట్టీ పట్టీ చదువులు, హెూం వర్క్ యుద్ధం... ఇదే బడి పిల్లల జీవితంగా మారింది. జీవితానికి చదువు చాలా ముఖ్యమే. కానీ, పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక, ఇష్టపడి చదివే వాతావరణం కావాలి. వారి అభిరుచులనూ, ఆసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణనూ ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలి. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతయినా తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం పెరగాలి. కుల, మత తారతమ్యాలు సమసిపోవాలి. అంతా ఒక్కటనే భావన పెరగాలి. చిన్నారుల్లో ఇటువంటి విశాల భావనలు పెరగడానికి, సృజనను ప్రోత్సాహించటానికి " ఇందూరు బాలోత్సవం - చదువుల పండుగ"ను నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు పేర్కొన్నారు.

బాలోత్సవంలో పోటీలు..

బాలోత్సవం నిర్వహణలో భాగంగా విద్యార్థులకు మూడు విభాగాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే పోటీలు, సాంస్కృతిక పోటీలతో పాటు జాయ్ ఆఫ్ లెర్నింగ్ విభాగాల కింద పోటీలు నిర్వహించనున్నారు.

రెండు రోజుల పాటు నిర్వహణ..

జనవిజ్ఞాన వేదిక, మల్లుస్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఇందూర్ బాల్సోతవం-చదువుల పండుగ 2024' పేరిట నేడు, రేపు నిర్వహించనున్నారు. మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ల నుంచి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఆహ్వానిస్తున్నా రు. 6, 7వ తరగతుల విద్యార్థులు ఒక గ్రూప్‌గా, 8, 9, 10వ తరగతి విద్యార్థులు మరో గ్రూప్‌గా ప్రత్యేక పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నారు.

సమాజం మారాలంటే

విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి

- బాలోత్సవ ప్రతినిధి నర్రారామరావు

నవతెలంగాణ-మోపాల్



మాట్లాడుతున్న బాలోత్సవ ప్రతినిధి నర్రా రామారావు

సమాజం మారాలంటే విద్యార్థుల ప్రశ్నించే తత్వం పెరగాలని బాలోత్సవ ప్రతినిధి నర్రా రామరావు అన్నారు. విద్యార్థులకు బోధించే విద్య.. వారికి ప్రశ్నించే తత్వము, మానవీయ విలువలు, పర్యావరణ, రాజ్యాంగ స్ఫూర్తి పట్ల శాస్త్రీయంగా ఆలోచించే విధంగా ఉండాలని ఆ మార్పు కోసమే బాలోత్సవాలను నిర్వహిస్తున్నామని బలోత్సవ కమిటీ ప్రతినిధులు నర్రా రామారావు, రామ్మోహన్ రావు, రవీంద్రనాథ్ సూరి, పవనకుమార్, కోయేడి నర్సింలు అన్నారు. నేడు, రేపు జరిగే బాలోత్సవం.. చదువుల పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని మోపాల్‌లో గల ప్రెసిడెన్సీ స్కూల్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడార. రెండు రోజులు పిల్లలు ఆడుతూ, పాడుతూ ఆనందంగా అనేక విషయాలు నేర్చుకుంటారని తెలిపారు. పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, బ్లడ్ గ్రూపింగ్ లాంటి మ్యాజిక్, మ్యూజిక్ నేర్పుతూ వారికి సర్టిఫికెట్, బ్యాగులు గిఫ్టుగా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ బాలోత్సవాలకు సహకరించిన డాక్టర్స్, సామాజిక, శ్రేయోభిలాసులకు, ప్రత్యేకంగా ప్రెసిడన్సీ స్కూల్ యాజమాన్యం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొర్రీలు ఎత్తివేయాలని పత్తిమిల్లర్ల నిరసన

- పత్తి కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన
- చర్చలు సఫలం కావడంతో మధ్యాహ్నం నుంచి కొనుగోలు

నవతెలంగాణ-మద్నూర్

రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా సీసీఐ నిబంధనలు విధించిందని వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ పత్తిమిల్లర్లు పత్తి కొనుగోలు నిలిపివేసి సోమవారం నిరసన చేపట్టారు. కాగా విక్రయాలు జరుగుతున్నాయని భావించిన పలువురు రైతులు దూర ప్రాంతాల నుంచి పత్తిని తీసుకురాగా.. కొనుగోలు చేయకపోవడంతో అనేక వ్యయప్రయాసాలకోర్చి తీసుకొచ్చిన పంటను కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు చర్చలు సఫలం కావడంతో మధ్యాహ్నం నుంచి కొనుగోలు కొనసాగాయి.

సీసీఐ నిబంధనలను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మద్నూర్ మార్కెట్ పరిధలో సోమవారం పత్తి వ్యాపారులు సిసిఐ కొనుగోలు ప్రైవేట్ కొనుగోళ్ళను నిరవధికంగా నిలిపివేశారు. దీనితో మద్నూర్ మార్కెట్‌కు అమ్మటానికి వచ్చిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ కొనుగోలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాగా తెలంగాణ కాటన్ అసోసియేషన్ యూనియన్ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సఫలం కావడంతో పత్తి కొనుగోలు మార్కెట్ పరిధిలో మధ్యాహ్నం ప్రారంభించారు. అటు కాటన్ అసోసియేషన్ పత్తి కొనుగోలుదారులు రాష్ట్ర ప్రభుత్వంతో తమ డిమాండ్లను సఫలం చేసుకోవడం ఇటు పత్తి కొనుగోలు నిలిపివేస్తూ మధ్యాహ్నం మళ్లీ కొనుగోలు ప్రారంభించడం పట్ల అమ్మటానికి వచ్చిన పత్తి రైతులు సంతోషం వ్యక్తపరుస్తూ ప్రభుత్వ చర్యలు పట్ల పత్తి రైతుల్లో హర్షం వ్యక్తం అయింది. మద్నూర్ మార్కెట్ పరిధిలో 8 ప్రైవేటు పత్తి మిల్లులకు ప్రభుత్వం సిసిఐ కొనుగోళ్లకు అనుమతి ఇచ్చింది. ఒకేసారి పత్తి కొనుగోలు నిలిపివేయడం పెద్ద మొత్తంలో వచ్చిన పత్తి వాహన రైతులు ఆందోళనకు గురి అయ్యారు.

పత్తి కొనుగోలు నిలిచిపోవడం పట్ల మద్నూర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్‌నాథ్ సూపర్వైజర్లు రాంచందర్ సత్యం రైతుల ఆందోళనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



మాట్లాడుతున్న వ్యాపారులు



ఆందోళన చేస్తున్న రైతులు



మున్సిపల్ కమిషనర్

సీసీగా రాకేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు కొత్త సీసీగా రాకేష్ నియమితులయ్యారు. మొన్నటి వరకు సీసీగా ఉన్న అంజద్ ఖాన్ డిప్యూటేషన్‌ను రద్దు చేశారు. ఆయన స్థానంలో నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సూపరింటెండెంట్ రాకేష్‌ను సీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెవెన్యూ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అంజద్ ఖాన్ ను నగర పాలక సంస్థకు డిప్యూటేషన్ పై తేవడంతో పాటు కీలకమైన సీసీ పోస్టు ఇవ్వడంపై గతంలో విమర్శలు వచ్చాయి. ఇటీవల కాలంలో నగర పాలక సంస్థ కమిషనర్ గా ఉన్న మంద మకరంద్ బదిలీ కాగానే సీసీని మార్చాలన్న డిమాండ్ పెరిగింది. కొత్త కమిషనర్ గా నియమితులైన దిలీప్ కుమార్ కొత్తగా సీసీగా టౌన్ ప్లానింగ్‌కు చెందిన రాకేష్‌ను నియమించగా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్పసంఖ్యకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించారు.స్కావుట్ విద్యార్థులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల డైట్ చార్జీలు పెంచడం జరిగిందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చదువుకోవాలని అన్నారు. ఐ.ఐ.టీ., ట్రిపుల్ ఐ.టీ. లో సీటు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం ను పురస్కరించుకొని నేడు జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. ఆర్. కిరణ్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, ప్రిన్సిపాల్ ప్రణిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు

వాలీబాల్ జట్లు ఎంపిక

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 వాలీబాల్ బాలబాలికల ఉమ్మడి నిజామాబాద్ జట్లను ఎంపిక చేశారు. సోమవారం గాంధారి మండలంలోని పెట్ సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకూ చెందిన బాలురు రెండు బాలికల రెండు జట్లు ఎంపికలో పోటీల్లో పాల్గొన్నారని కామారెడ్డి జిల్లా ఎస్ జీ ఎఫ్ ప్రధాన కార్యదర్శి హీరాలాల్ తెలిపారు. ఈనెల 16 నుండి 18 వరకు చేగుంటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ జట్లు పాల్గొంటాయని తెలిపారు. బాలురు 12 మంది, బాలికలు 12 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వ్యయమా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు విద్య సాగర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, గంగా మోహన్, శ్రీనివాస్ యాదగిరి, బాలు, తదితరులు పాల్గొన్నారు



ఎంపికైన క్రీడాకారులు

రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్‌ల నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

నగరంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు సోమవారం ఆందోళన చేపట్టారు. రిజిస్ట్రేషన్లు నిలిపివేసి రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ విషయంలో సబ్ రిజిస్టార్లు లేనిపోని కొర్రీలు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు డ్యాకుమెంట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో అనవసరంగా ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీని, రిజిస్ట్రేషన్‌ల శాఖ డీఐజీని కలిసినా ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిందని, లావాదేవీలు ఎక్కువగా జరగడం లేదని తెలిపారు. అడపా దడపా ఒకటి, రెండు ప్లాట్లు, పురాతన ఇండ్లు, ఖాళీ స్థలాల ఒప్పందాలను కుదుర్చుకుని వ్యాపారాన్ని నడిపించాలని చూస్తే, రిజిస్ట్రేషన్ సమయానికి ఏదో ఒక కారణం లేవనెత్తుతూ దస్తావేజులను నిరాకరించే విధముగా, నిజామాబాదు అర్బన్ సబు-రిజిస్ట్రారు పనులు చేయకుండా ఆటంకము కలుగజేస్తున్నట్టు ఆరోపించారు. ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌లు ఉండాల్సి ఉండగా.. ఆగస్టు నుంచి ఒక్కరే ఉండటంతో ఒక రోజులో పూర్తి కావాల్సిన రిజిస్ట్రేషన్ పనులు వాయిదా వేస్తున్నారని, దీంతో కొనుగోలు దారులు, అమ్మకం దారులు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మిన వ్యక్తికి పూర్తి డబ్బులు చెల్లించిన పిదపనే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చి తను సంతకములు చేస్తారు. కాని సబ్-రిజిస్ట్రారు ఇలా అట్టి రోజు పనులను తదుపరి రోజుకు బదాలాయించం వలన అమ్మిన వ్యక్తి మరల రావాలంటే లేనిపోని కారాణాలను చూపిస్తూ, కొన్నవారిని భయ భ్రాంతులకు గురి అయ్యే విధముగా పరిస్థితులు ఏర్పాడుతున్నాయని తెలిపారు. కనీసం టోకెన్ తీసుకొని ఒక్క రోజులో ఎన్ని అవుతాయో అన్ని చేయాలని సూచించినా.. తాము అదే విధంగా రిజిస్ట్రేషన్‌కు క్లయింట్‌లను పిలుస్తామని, కానీ అలా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నట్టు తెలిపారు. కార్యాలయ సమయము ఉ. 10.30 గం.లకు మొదలు కావలసిన పనులు ఒక్కోసారి ఉ. 11 గంటలనుండి 12 గం.లకు మొదలవు తున్నాయి. దూర ప్రాంతలనుండి వచ్చే వారికి, చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు కూడా సరియైన ఏర్పాట్లు లేకుండా ఇట్టి కార్యాల యములో పరిస్థితులు ఇబ్బందులను కలుగ చేస్తున్నాయి.కావున ఈ విషయాలను పరిశీలించి తగు విధముగా ఏర్పాట్లు చేసి, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు.

కలెక్టరేట్‌లో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

- వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడి ఘటన పట్ల ఖండన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో రెవెన్యూ ఉద్యోగులు సోమవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కలెక్టర్ సీసీ మహేశ్, ఆయా విభాగాల పర్యవేక్షకులు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

సోషల్ మీడియాలో అవమానిస్తే కఠినంగా శిక్షించాలి

- టిడిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేగాం యాదగౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

సోషల్ మీడియాలో ఎవరిని అవమానించినా కఠినంగా శిక్షించాలని టీడీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేగాం యాదగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎవరైనా సరే ఎదుటివారిని విమర్శించడం వారిపై అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, అవమానించడం చేస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా వాస్తవ్యులు బద్దం అశోక్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలపై అసభ్యకరంగా వాట్సాప్, ఫేస్బుక్‌లో పోస్టులు పెట్టడం గమనించిన కార్యకర్తల ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని, ఇలాంటి పోస్టులు పెట్టినవారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వేల్పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం తన ఆత్మీయుడు, ఆర్టిఏ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ రేగుళ్ల రాములు మాతృమూర్తి రేగుళ్ల లక్ష్మీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాములు మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే హైదరాబాద్ నుంచి బయలుదేరి వేల్పూర్ చేరుకున్నారు. రాములు ఇంటికి వెళ్లి రాములను ఓదార్చారు. రేగుల లక్ష్మి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రేగుల లక్ష్మి మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట వినతి

నవతెలంగాణ-ఆర్మూర్



ధర్నా చేస్తున్న నాయకులు

తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నుంచి తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని మండల విద్యాధికారి కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గత 15 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంట చేసి పిల్లలకు పెడుతున్నప్పటికీ ఇప్పుడున్న స్కూల్ హెడ్మాస్టర్ వనజారెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులపై కక్షగట్టి వారిని ఎలాగైనా తొలగించాలనే ఆలోచనతో మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించుట కోసం పురుగుల బియ్యం ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులు సరిగా వంట చేయట్లేదని పేరెంట్స్‌ను పిలిపించి వారిచేత ఏజెన్సీలు సరిగా పనిచేయడం లేదని వద్దు అనే లెటర్ రాయించి హెడ్మాస్టర్ తీసుకొని పత్రికలో వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. నవంబర్ 7న సిఐటియు నాయకులు బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం వనజారెడ్డి, నలుగురు టీచర్లతో మాట్లాడి ఏజెన్సీ సుజాత కాకుండా.. కోడలు పనిలోకి పంపిస్తామని, ఇకనుంచి మంచిగా వంట చేస్తారని మాట్లాడి ఒప్పంద పత్రం రాసి ఇచ్చినప్పటికీ సోమవారం వంట చేయటానికి వెళ్లిన మధ్యాహ్న భోజన కార్మికులను మీరు వంట చేయొద్దు, వెళ్లిపోవాలని పోలీసులను పిలిపించి వారిని అడ్డుకున్నారని తెలిపారు. సీఐ వచ్చి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మాట్లాడండి అని చెప్పడంతో తహసీల్దార్ కార్యాలయం చేరుకుని తహసీల్దార్‌తో మాట్లాడి ఎంఈఓకు సైతం వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. తొలగించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులపై కక్ష కట్టిన హెచ్ఎం వనజారెడ్డిని విధుల్లో నుంచి తొలగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. రేపటి నుంచి గర్ల్స్ హైస్కూల్ ముందు ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, బి.రవి, విడగొట్టి సాయిలు, కొండ గంగాధర్, భూమన్న, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ గర్ల్స్ హైస్కూల్ కార్మికులు పాల్గొన్నారు.

భారత సమగ్ర విద్యా విధాన రూపకర్త అబుల్ కలామ్ ఆజాద్


అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-సిరికొండ/రెంజల్

విద్యా అనేది రహస్యంగా దాచిన ధనమని సకల భోగాలకు విద్యే ప్రధానమని నమ్మి భారత దేశ సమగ్ర విద్యా విధానానికి రూపకల్పన చేసిన దార్శనికుడు అబుల్ కలామ్ ఆజాద్ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న, విద్యా వేత్త, సాహితీ వేత్త మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 136వ జయంతిని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. మొదటగా ఎస్ఎస్ఈఎస్ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని సమర్థించి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప దార్శనికుడు ఆజాద్ అని తెలిపారు. స్వాతంత్ర భారత అభివృద్ధికి ఉజ్వలమైన విద్యా సంస్కరణలను చేపట్టి సమాజ స్థితి గతులను నిర్దేశించేది కేవలం విద్య మాత్రమే అని నమ్మి ఆ ప్రయత్నంలో కీలక అంశాలపై అవగాహన కలిగిన ప్రధాన పీఠిక అబుల్ కలామ్ ఆజాద్ శకం అని తెలిపారు. నేటి యువత ఆజాద్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఓ అద్భుతమైన మైలు రాయిని చేరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రమైన రెంజల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు పాల్గొని విద్యార్థులకు తగు సూచనలను ఇచ్చారు. ప్రభుత్వం విద్యా బోధన పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, శాశ్వత భవన నిర్మాణాలను చేపట్టి విద్యార్థులకు విద్యాబోధనను అందిస్తుందని తెలిపారు. దానిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక పోటీలు పలువురిని ఆకర్షించింది. విద్యాబోధనలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేథో పరమైన వైకల్యం గల బాలల సర్వే



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మేథో పరమైన వైకల్యం కలిగిన వ్యక్తుల సాధికారత నిమిత్తం జాతీయ సంస్థ (ఎన్ఐఈపిఐడి) సికింద్రాబాద్ వారి సౌజన్యంతో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో చదువుకునే మేథోపరమైన వైకల్యం గల బాలల సర్వేను సోమవారం నిర్వహించారు. మేథో పరమైన వైకల్యం కలిగిన వ్యక్తుల సాధికారత నిమిత్తం జాతీయ సంస్థ కేంద్ర ప్రభుత్వ సంస్థ అని ఇది మేథో వైకల్యం గల బాలల సాధికారత కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మేథో వైకల్యం గల బాలల తల్లిదండ్రులతో సర్వే నిర్వహిస్తుందన్నారు. మేథో పరమైన వైకల్యం గల పిల్లలు అధికంగా పుట్టడానికి గల కారణాలను తెలుసుకొని వారికి ప్రభుత్వం జోక్యం/ ప్రమేయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవడానికి స్వచ్ఛంద సంస్థలలో చదువుకునే మేథో పరమైన విద్యార్థుల సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగానే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులతో సర్వే నిర్వహించినట్టు తెలిపారు. ఈ సర్వేలో సురేష్, సిమి గుప్తా, పరిశోధన అధికారులు స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారిగా కట్ట ఆంజనేయులు


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయం లో నూతన మండల విద్యాశాఖ అధికారిగా కట్ట ఆంజ నేయులు సోమవారం బాధ్యతలను తీసుకున్నారు. గత నెలలో రెంజల్ మండల విద్యాశాఖ అధికారిగా గణేష్ రావు పదవి విరమణ కావడంతో మండల విద్యాశాఖ అధికారిగా ఉత్తర్వులు రావడంతో ఆయనకు గణేష్‌రావు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు టి సోమలింగంగౌడ్, కిషోర్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, మాజీ జిల్లా అధ్యక్షులు ఈ.శంకర్, నరసింహారెడ్డి, కృష్ణ, నాందేవ్, అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వీరన్నగుట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, తాడ్‌బిలోలి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, కందకుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు నర్సింగ్ రావు, అక్తర్, మండల విద్యావనరుల శాఖ సిబ్బంది ఛాయా, గంగాధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదియే.. వంటగది

నవతెలంగాణ-బోధన్


తరగతి గదిలో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు

సాలూర మండలం మంధర్న ప్రాథమికోన్నత పాఠశాలలో తరగతి గదినే వంట గదిగా మార్చి వంట చేస్తున్న పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజనం కోసం వంట చేరడానికి ప్రత్యేక వంటగది లేకపోవడంతో కార్మికులు తరగతి గదిలోనే వంట చేస్తున్నారు. దాంతో విద్యార్థులు పక్కనే గల ఉపాధ్యాయుల స్టాఫ్ రూంలో ఇరుకుగా కూర్చుంటున్నారు. తరగతి గదిలో వంట చేస్తుండడంతో పాఠశాలకు నూతనంగా వచ్చిన డెస్క్ బెంచీలు ఒకదానిపై ఒకటి పక్కన పెట్టేశారు. ఈ పాఠశాలలో మొత్తం 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కొత్త బెంచీలు ఉన్న విద్యార్థులు కూర్చోలేని పరిస్థితి ఉంది. ఉపాధ్యాయుల ఆఫీసు గదిలో ఒక పక్కన ఇరుకుగా కూర్చుంటున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించినా.. వంటగది నిర్మించకపోవడంతో విద్యార్థులు, కార్మికులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి తలెత్తింది. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి పాఠశాలకు వంటగది నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

సర్వేలో వికలాంగుల వివరాలు పొందుపరచాలి

- సబ్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-బోధన్


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబాల సర్వేలో భాగంగా వికలాంగులకు సంబంధించిన 21 రకాల వివరాలను నమోదు చేయాలని కోరుతూ సోమవారం ఎన్.పీ.ఆర్.డీ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాములు మాట్లాడుతూ సర్వేలో కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడంతో పాటు మరో కాలంలో మీరు దివ్యాంగులని అడిగారని 2016 వికలాంగుల కుల పరిరక్షణ చట్టం ప్రకారం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని అన్నారు. సర్వే పత్రంలోని 13వ కాలంలో షెడ్యూల్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్కు ఇచ్చారని అందులో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్న వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవని, కావున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో 21 రకాల వైకల్యాలను గుర్తించి ప్రత్యేక కోడ్‌లు కేటాయించి సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా కోశాధికారి రామ్‌పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, సాయిలు, బద్దం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో పాల్గొని శివాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహించి హారతినిచ్చారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గణేష్ మహారాజ్, మహేష్ మహారాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు హరికాంత్ చారి, భక్తులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దాడి ఘటనలో ఇద్దరికి ఐదేళ్ల జైలుశిక్ష

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో నాలుగేళ్ల క్రితం ఓ వ్యక్తిపై దాడి ఘటనలో ఇద్దరికి సోమవారం బోధన్ కోర్టులో ఐదేళ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. కోర్టు లైజెనింగ్ అధికారి శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. 2021లో శక్కర్‌నగర్ ప్రాతంలో నివసించే పండ్ల వ్యాపారి సయ్యద్ అజ్గర్ రాత్రి సమయంలో కాలకృత్యాలు తీర్చుకోడానికి పబ్లిక్ మరుగుదొడ్లను ఉపయోగించుకునేందుకు వెళ్తున్న క్రమంలో అదే ప్రాంతానికి చెందిన సతీష్, జావిద్ అను వారు అతనిని పట్టుకుని కల్లు సీసాతో కడుపులో పొడిచి పారియారు. సమీపంలోని వ్యక్తి స్పందించి బాధితుడిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం చికిత్స కోసం హాస్పిటల్‌లో చేర్పించారు. అప్పటి సీఐ రామన్, ఎస్ఐ లక్ష్మయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు.

ఈ కేసులో పోలీసు వారి తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పి.సమ్మయ్య వాదించగా బోధన్ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి దేవన్ అజయ్ కుమార్ నిందితులకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు వంద జరిమానా చెల్లించాలని, లేనియెడల జరిమానా చెల్లించని పక్షంలో 15 రోజులపాటు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించినట్లు కోర్టు లైజనింగ్ అధికారి శంకర్ తెలిపారు. ఈ కేసులో ఏసీపీ శ్రీనివాస్, బోధన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ సహకరించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లు లక్ష్మణ్, సృజన్ మన్ సింగ్ పాల్గొన్నారు.

వినాయక్‌నగర్‌లో రెండిండ్లలో చోరీ

- రెండున్నర లక్షల నగదు, 30 తులాల బంగారం మాయం


ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరగా చేసిన దుండగులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గుర్తుతెలియని దుండగులు ఆదివారం రాత్రి రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. వృద్ధ దంపతులు నిద్రిస్తుండగా ఇంటి కిటికీ గ్రిల్స్‌ను తొలగించి దుండగులు లోనికి ప్రవేశించి సుమారు రూ.2.50లక్షల నగదు, 30 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. అలాగే మరో ఇంట్లో నుంచి పెద్ద మొత్తంలో సొత్తును ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌ను సేకరించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

18 వరకు ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-బోధన్

ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫీజు ఈ నెల 18వ తేదీ వరకు ప్రధానోపాధ్యాయులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2025 జరిగే ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష రుసుము చెల్లించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యాలు వారి రుసుమును ఆన్‌లైన్ ఇన్టిగ్రేషన్ ఏకీకరణ సైబర్ ట్రేజరి ద్వారా మాత్రమే చెల్లించాలని సూచించారు. కావున సకాలంలో పరీక్షా రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. అపరాధ రుసుము లేకుండా ఈ నెల చివరి తేదీ 18 వరకు ఫీజు చెల్లించాలని, డిసెంబర్ 2వ తేదీ వరకు రూ.50 అపరాధ రుసుముతో ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. అలాగే రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 2వ తేదీ వరకు, డిసెంబర్ 21వ తేదీ వరకు రూ.500ల అపరాధ రుసుముతో ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

బోధన్ హాస్పిటల్ నుంచి 13మంది నర్సింగ్ సిబ్బంది బదిలీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ జిల్లా ఆసుపత్రి నుంచి 13 మంది నర్సింగ్ సిబ్బంది ప్రమోషన్‌లో భాగంగా బదిలీపై వెళ్లినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.సుమంత్ తెలిపారు. బోధన్ జిల్లా ఆసుపత్రిలో 18 మంది స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తుండగా అందులో నుంచి 13 మంది బదిలీ అయ్యారన్నారు. అలాగే భీంగల్ నుంచి ఇద్దరు నర్సింగ్ సిబ్బంది డిప్యూటేషన్‌పై బోధన్ హాస్పిటల్‌కు బదిలీపై వస్తున్నారని తెలిపారు. ఒకేసారి 13 మంది బదిలీ కావడంతో హాస్పిటల్లో స్టాఫ్ నర్సుల కొరత ఏర్పడింది. దాంతో రోగులకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. కావున రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఖాళీ అయిన స్థానంలో అధికారులు తక్షణమే నర్సింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయం


చేపపిల్లల అందజేత

నవతెలంగాణ-పిట్లం

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా మత్స్య శాఖ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్‌తో కలిసి చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గంగపుత్రుల వృత్తి చేపలే జీవనాధారం అయినందున వారి మనుగడకు తోడ్పాటునందించాలనే దృఢ సంకల్పంతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మా రెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీడీవో కమలాకర్, సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, బొడ్ల రాజు, సూరత్ రెడ్డి, చిప్ప శివ, ఇమ్రోజ్, ఆయా గ్రామాల గంగ పుత్రులు పాల్గొన్నారు.

విద్య మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిజాంసాగర్



తెలంగాణ మూడవ విద్య మహాసభలను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజాంసాగర్ శాఖ ప్రతినిధులు కోరారు. సోమవారం మహాసభ పోస్టర్‌ను మండలంలోని పలు పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు దేవిసింగ్ మాట్లాడుతూ.. డిసెంబర్ ఒకటి రెండు తేదీలలో కామారెడ్డిలో నిర్వహించే విద్య మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శించి సభ్యత్వం, ఫండింగ్ కోసం ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టీమ్ రావ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ఉపాధికి చర్యలు చేపట్టాలి

- కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ వద్ద సంఘం ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిళ్ళు పంపిణీ చేయాలని, కల్లు గీత కార్మికుడు సహజ మరణం పొందిన గీత కార్మికునికి 5 లక్షల రూపాయలు ఇచ్చేలా గీతాన్న బీమా పథకం అమలు చేయాలని, ప్రతి గీత కార్మికుడు కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు.


సమావేశమైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు.. మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్‌కు, వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయాలని, బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చని, ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుందని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు శేఖర్ గౌడ్, బాలా గౌడ్, గంగాధర్ గౌడ్,నర్సగౌడ్,బాలారాజ్ గౌడ్ ,అంజాగౌడ్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. భూ సంబంధ మైన అర్జీలు, ఋణాలు మంజూరు, వ్యక్తిగత సమస్యల పై అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులకు అందజేశారు. ఆయా అర్జీలను పరిశీలించి అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రోజు (69) అర్జీలను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం సైతం జనగణనతో పాటు కులగణన చేపట్టాలి

నవతెలంగాణ-కామారెడ్డి

కేంద్ర బిజెపి ప్రభుత్వం 2024 లో నిర్వహించే జనగణన తోపాటు సమగ్ర కుల గణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బి ఎల్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. సోమవారం బిఎల్‌టీయూ కార్యాలయంలో బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్ పి) పార్టీ జిల్లా కమిటి సమావేశ అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణనలో బిసి కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ది రాములు, రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.అంజనేయులు, సయ్యద్, గంగా మణి, కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే కళానైపుణ్యం వెలికి

- విజయ్ హైస్కూల్‌లో 43వ టాలెంట్ షో

నవతెలంగాణ-ఆర్మూర్


యాంకర్ ఉదయభానుకు సన్మానం

కళా నైపుణ్యం బయటకు రావాలంటే చిన్ననాటి నుంచి కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రముఖ యాంకర్ ఉదయభాను, ప్రొఫెసర్ సిహెచ్ సుశీలమ్మ అన్నారు. పట్టణంలోని విజయ్ హై స్కూల్ లో 43వ టాలెంట్ షో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని ధైర్యంతో ఎదుర్కొవాలని సూచించారు. ప్రతి సవత్సరం విజయ్ హై స్కూల్ ఆర్మూర్ లో ఇలాంటి టాలెంట్ షో ప్రోగ్రాం జరగడం ఆనందంగా ఉందన్నారు. అతిథులకు స్కూల్ యాజమాన్యం డాక్టర్ అమృతలత గౌరవంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కవిత దివాకర్, కిరణ్ బాల, వసంత, ప్రభ పిల్లల తల్లి దండ్రులు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

టీచర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇటీవలే బదిలీపై వెళ్లిన టీచర్ల స్థానాల్లో (పిజిటి ఫిజిక్స్-1, పిజిటి బట్నీ-1) హవర్లీ బేసెడ్ ప్రతిపాదికన బోధించుటకు ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 13వ తేదీ వరకు పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీ, బిఎడ్, టెట్ క్వాలిఫై అయి ఉండాలని, డెమో క్లాస్ ఈనెల 14వ తేదీన పాఠశాలలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

రోడ్డు పక్కన ముండ్లపొదలు

- ప్రయాణికులకు ఇక్కట్లు

నవతెలంగాణ-జుక్కల్



మండలం లోని పడంపల్లి-నావల్గావ్ గ్రామాల మధ్య ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు ఇరువైపులా ముళ్లకంపలతో ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 20 ఏళ్ల క్రితం వేసిన తారు రోడ్డు పైన మోకాలిలోతు గుంతలు ఏర్పడటంతో ఇప్పటికే రాకపోకల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న వేళ.. ముండ్ల కంపలతో మరింత ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. గుంతలను తప్పించుకునేందుకు పక్క నుంచి వెళ్లే క్రమంలో ముండ్లు గుచ్చుకుంటున్నాయి. ఇటీవలే పెద్దఏడ్గి గ్రామానికి చెందిన రెండు బైకులు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ముండ్లకంపలు అడ్డుగా ఉండటంతో ప్రమాదవశాత్తు ఢీకొట్టుకోవడంతో ఒకరు ఘటనా స్థలంలో మృతిచెందగా, మరొకిరి తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత 15 సంవత్సరాలుగా ఈ రోడ్డుకి ఇరువైపులా పొదలు ఎక్కువగా పెరిగిన పట్టించుకోని నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను, ముళ్లపొదలను తొలగించి ప్రయాణికుల సమస్యలను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

కృత్రిమ గర్భధారణతో పశుసంతతి


నవతెలంగాణ-పిట్లం


మాట్లాడుతున్న పశువైద్యాధికారి సంతోష్

కృత్రిమ గర్భధారణతో పశు సంతతి అభివృద్ధి చెందుతుందని మండల పశు వైద్యాధికారి సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని చిల్లర్గి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవులు , గేదెలకు కృత్రిమ గర్భధారణ టీకాలను రైతులు ప్రోత్సహించాలని సూచించారు. కృత్రిమ గర్భధారణ తో పుట్టిన దూడల వలన కలిగి లాభాలను వివరించారు. కాగా 65 గేదెలకు, ఆవులకు చూడి పరీక్షలతో పాటు , 76 దూడలకు నట్టల నివారణ మందులు అందజేసినట్టు తెలిపారు. 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ టీకాలతో పాటు 45 పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గోపాలమిత్ర అహ్మద్, గోపాల మిత్ర పర్యవేక్షకులు బస్వారాజ్ , గ్రామ పెద్దలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-బిచ్కుంద


పీడీఎస్ బియ్యం పట్టివేత

బిచ్కుంద మండలంలోని రాజుల్లా గ్రామానికి చెందిన గణేష్ తనకు చెందిన ఆటోలో 20 బస్తాల పిడిఎస్ బియ్యం వేసుకొని మహారాష్ట్రలోని దెగ్లూర్‌కు తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు రాజుల పెట్రోల్ పంప్ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు ఎస్‌ఐ మోహన్ రెడ్డి తెలిపారు. కేసు నమో దు చేసి పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పజెప్పినట్టు తెలిపారు.

సర్వేకు సహకరించి.. రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అవ్వండి

నవతెలంగాణ-మద్నూర్/నాగిరెడ్డిపేట్/భిక్కనూర్ లింగంపేట్

రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గం ప్రజలు సహకరించాలని, రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అవ్వాలని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రజలను సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పట్ల ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకో వద్దని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లతో కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా వహించాలని సూచించారు. ఎలాంటి బ్యాంకు ఖాతా వివరాలు గానీ ఓటిపి వివరాలు గానీ ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వే విజయ వంతం కావడానికి ప్రతి కుటుంబీకులు సహకరిం చాలని కోరారు.



భిక్కనూర్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్న ఎన్యూమరేటర్.. నాగిరెడ్డిపేట్‌లో మాట్లాడుతున్న ఏడీపీ రత్నం

సర్వే పక్కాగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట్ : మండలంలో కొనసాగుతున్న సర్వే పక్కగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఏడిపి రత్నం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆమె వెంట ఎంపీడీవో ప్రభాకర్ చారి ఉన్నారు.

కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే

భిక్కనూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక కుల గణన సర్వే మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతుంది. సోమవారం మండలంలోని అన్ని గ్రామాలను ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్ సర్వే ను పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. సర్వేలో తప్పులు లేకుండా ప్రజలు తెలియజేసిన వివరాలను నమోదు చేయాలని సూచించారు.

కొనసాగుతున్న సర్వే

లింగంపేట్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింద. లింగంపేట్ మండలం లోని ఆయా గ్రామ పంచాయతీల గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. సోమవారం ఎంపిఓ మలహరి సర్వేను పరిశీలించారు.

ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

- కేంద్ర విద్యాశాఖ మాజీ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు


లింగంపేట్‌లో..


ఎల్లారెడ్డిలో..

నవతెలంగాణ-తాడ్వాయి/ఎల్లారెడ్డి/లింగంపేట్

తాడ్వాయి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సోమవారం స్వాతంత్ర సమరయోధుడు అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం వీరేశం, శ్రీనివాస్, శ్రీకాంత్, సతీష్, హారిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి : స్వాతంత్ర సమరయోధులు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రివర్యులు, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సోమవారం నాడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రఫత్ మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటేనని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు.

అదే విధంగా పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో సోమవారం నాడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండలాధ్యక్షుడు కురుమ సాయిబాబా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ నాయకులు తిరుపతి పోచయ్య శ్రీనివాస్ ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాదినోత్సవం

లింగంపేట్ : మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యాదినోత్సవం నిర్వహించారు. దేశ మాజీ విద్యాశాఖ మంత్రి జయంతి పురస్కరించి మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటరాములు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రజిత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ జొన్నల రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి రఫిక్, మాజీ ఎంపీపీ మోహిద్, మండల వర్కింగ్ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాల సేకరణ

నవతెలంగాణ-లింగంపేట్


విరాళం అందజేస్తున్న పలువురు

లింగంపేట్ మండల సమీపంలోని మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం సోమవారం ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు సేకరించారు. 18 కుల సంఘాల సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులతో విరాళాలు సేకరిస్తున్నారు. ఇందులో బాగానే స్థానిక గౌడ సంఘం సభ్యుల వద్దకు వెళ్లి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అడగగా 2 రెండు లక్షల రూపాయలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు రేణుక ఎల్లమ్మ ఆలయంలో అందజేశారు. అదేవిధంగా స్థానిక వ్యాపారవేత సాయి కృష్ణ ఇండస్ట్రీస్ యజమాని రవికుమార్ గుప్తా ఒక లక్ష రూపాయలు, లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుచనిపల్లి దేవేందర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు.

స్వచ్ఛందంగా దాతలు ముందుకు వస్తున్నారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు దురిశెట్టి అశోక్, గౌరవ అధ్యక్షులు పోతా గోని శంకర్ గౌడ్, నారా గౌడ్, పోశెట్టి, మారుతి, రాజారాం, బాలయ్య, బొల్లారం క్రాంతి గౌడ్, శ్రీనివాస్, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో నీటి సమస్య పరిష్కరించండి

నవతెలంగాణ-భిక్కనూర్


నీటి సమస్యను వివరిస్తున్న కాలనీవాసులు

మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సోమవారం నీటి సమస్య పరిష్కరించాలని మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ కు జిల్లా ఆర్టీఐ ప్రతినిధి గంగల రవీందర్ ముదిరాజ్ వివరించారు. మంచి నీరు రెండు సమ యాలలో రాకపోవడం కారణంగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని ఏ ఈ కి తెలియజేశారు. అనంతరం ఏ ఈ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ అనుమతులు లేనిదే అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై రాజు అన్నారు. ఆదివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అందాజా రెండు గంటల సమయంలో బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామం నుండి మండల కేంద్రమునకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలించినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మహారాష్ట్రలోని ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-మద్నూర్


ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే

కార్తీక మాసం సందర్భంగా బిచ్కుంద, మద్నూర్ మండలాల నుండి పాదయాత్రగా బయలుదేరిన భక్తులు ఈనెల 15 కార్తీక పౌర్ణమి రోజున మన్మథ స్వామి కపిల్ దార చేరుకుంటారు. ప్రస్తుతం మహారాష్ట్రలోని పరిలి వైద్యనాథ్ ఆలయానికి చేరుకున్న భక్తులకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటా మద్నూర్ జుక్కల్ బిచ్కుంద తదితర మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్తీక మాస పూజలు

కార్తీక మాసం సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలో ప్రతిరోజు ప్రభాతు పెరి భజన కార్యక్రమంతో ప్రతి ఆలయానికి సందర్శించి హారతులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం మద్నూర్ మండల కేంద్రంలోని బాలాజీ మందిరంలో దీపాల హారతులతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15 నాటితో ముగియనుంది. ఈ ప్రభాత పేరిలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.

నెట్‌బాల్ పోటీలో విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


పతకంతో మనుశ్రీని

ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మను శ్రీ కాంస్య పతకం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సబాత్ కృష్ణ సోమవారం తెలిపారు. విద్యార్థినిని ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి సృజన్.. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కళ్యాణి సోమవారం తెలిపారు. గాంధారి మండలం పేట్ సంగేమ్‌లో ఇటీవల నిర్వహించిన 14 సంవత్సరాల విభాగంలో వాలీబాల్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి నిజామాబాద్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెలలో మెదక్ జిల్లాలోని చేగుంటలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అక్కడ సైతం ప్రతిభ చాటాలని ఆకాక్షించి అభినందించారు.

పరీక్ష అట్టలు, పెన్నులు వితరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


అట్టలు పెన్నులు అందజేత

మండలంలోని వినాయక నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కుమారి వినీతి జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లను ఎంఈవో ఆంధ్రయ్య చేతుల మీదుగా సోమవారం అందజేశారు. అనంతరం స్కూల్లో రికార్డులను ఎంఈవో పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించి వారికి తగిన సూచనలు చేశారు. ఉపాధ్యాయురాలు వినిత జన్మదిన సందర్భంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులందరికీ చికెన్‌తో కూడిన భోజనాన్ని అందించారు.

వరి కొయ్యలను కాల్చితే భూమికి అనేక అనర్థాలు



- మండల వ్యవసాయాధికారి దేవిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వరి కొయ్యలను కాల్చితే భూమికి అనేక అనర్థాలు జరుగుతాయని మండల వ్యవసాయ అధికారి దేవిక అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలోని వరి కోసిన వ్యవసాయ భూములను ఆమె పరిశీలించారు. వరి కొయ్యలను పలువురు రైతులు కాల్చివేయడాన్ని గమనించి రైతులతో మాట్లాడుతూ.. వరి కొయ్యలను కాల్చవద్దని తెలియజేశారు.

చేప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మండల గంగపుత్ర సంఘం సభ్యులకు చేప పిల్లలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 14 గంగపుత్ర సంఘాలు 44 చెరువులకు 4,77,900 చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ ఆంజనేయ స్వామి, ఫీల్డ్ అధికారి లక్ష్మి, తహశీల్దార్ శేఖర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, వ్యవసాయాధికారి పద్మ, విస్తరణ అధికారి స్వర్ణలత, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

నేటి నుంచి మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)

నేటి నుంచి మూడు రోజులపాటు వేల్పూర్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతెలో నిర్వహించనున్నట్టు పాఠశాల పి.డి.ఎం సురేష్ కుమార్ సోమవారం తెలిపారు. క్రీడాకారులు, యువకులు ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

శబరిమలకు సైకిల్‌పై యాత్ర

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కుక్కల గుట్ట నుంచి పట్టణానికి చెందిన రాజుగౌడ్ సోమవారం సైకిల్ యాత్రను ప్రారంభించారు. యాత్రకు సైకిల్‌ను మగ్గిడి గ్రామానికి చెందిన శమంతి నరసయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గోలో హెూమ్ డెలివరీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు ఆర్.టి.సి. కార్గో హెూమ్ డెలివరీ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని ఆర్టిసి రీజనల్ మేనేజర్ జానిరెడ్డి తెలిపారు. సోమవారం హోమ్ డెలివరీపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారం కోసం ఆర్మూర్ డిపో 7396889496, బోధన్ డిపో 9014296638, నిజామాబాద్-1డిపో 9154298727, నిజామాబాద్-2 డిపో 7396889496, బాన్సువాడ డిపో 9154298729, కామారెడ్డి డిపో 9154298729, ఆర్.యం. ఆఫీసు 8639963647 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గన్యతండా వీర్‌సింగ్, తొర్లికొండ కనుక రవి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ భూపతిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వీర్‌సింగ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి యువతకు ఇంత పెద్దఎత్తున ప్రోత్సాహమిస్తున్న రూరల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్రాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జైడి చిన్నారెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు సొప్పరి వినోద్, మాజీ సర్పంచ్ మునిపల్లి చిన్నసాయిరెడ్డి, ఎక్స్ ఎంపీపీ అనంత్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మైనార్టీ అధ్యక్షులు సైకిల్‌టెక్స్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గన్న లక్ష్మణ్, బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, దేవాదాయ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, కుడాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మళ్లింపుతో ఇబ్బందులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్న సందర్భంగా అధికారులు వాహనాలను రోడ్డు మళ్లించారు. నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వెళ్లే వాహనాలు చిన్నాపూర్ మీదుగా కల్లెడ, ఆలూర్, ఆర్మూర్ మళ్లించారు. అదే విధంగా ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే వాహనాలను కూడా ఆలూర్ నుంచి కల్లెడ, చిన్నాపూర్, నిజామాబాద్ మళ్లించారు. 44వ రహదారి పైనుంచి చిన్నాపూర్ గ్రామంల్లోకి మళ్లించడం వల్ల రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు ఎదురుగా వచ్చినపుడు ట్రాఫిక్‌జామ్ అవుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తగిన చర్యలు తీసుకుని వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గడుగు గంగాధర్‌కు సన్మానం

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్‌గా నియమితులైన గడుగు గంగాధర్‌ను నిజామాబాద్ మాజీ ఎంపీపీ, గిరిజన, ఆదివాసీ చైర్మన్ యాదగిరి నాయక్ సన్మానించారు. సోమవారం గడుగు గంగాధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు సమస్యలు పరిష్కరించాలని వినతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి వచ్చిన బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డికి కందకుర్తి గ్రామానికి సంబంధించిన ప్రధాన సమస్యలను స్థానిక రైతుపుర్ ఖాన్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కందకుర్తి పాఠశాల పదవ తరగతి వరకు పొడిగించినప్పటికీ ఉపాధ్యాయుల పోస్టులు ఇంతవరకు కేటాయించకపోవడంతో విద్యార్థుల చదువులు కుంటుపడుతున్నాయని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడి పోస్ట్ కేటాయించారని ఆరు పోస్టులు కొత్తగా నియమిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కందకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులే కాలువలను శుభ్రం చేసుకొని ప్రస్తుతం శనగ, పొగాకు పంటలకు ఒక పంపు ద్వారానే వాడుకుంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నీటి పారుదల శాఖ అధికారులు మరో నాలుగు పంపులకు మరమ్మతులు చేయిస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోబీన్ ఖాన్, గియాసుద్దీన్, ధనుంజయ్, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, షహబాజ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నవతెలంగాణ-సిరికొండ

పేకాట స్థావరంపై దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ రామ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామానికి చెందిన సంతోష్ ఇంట్లో నలుగురు వ్యక్తులు మూడు ముక్కల పేకాటాడుతున్నారని సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ రామ్ సిబ్బందితో పేకాట స్థావరం పై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర ఉన్న పేక ముక్కలు, రూ.11,370 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు.

సర్వేను వేగవంతం చేయాలి

- ఎన్యుమరేటర్లకు ఉన్నతాధికారుల సూచన
- సర్వే తీరు పరిశీలన

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్ : సర్వేను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 45 నిమిషాల సమయం పడుతుండడంతో త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని వారు స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఒక కుటుంబం వివరాలు పూర్తయ్యేంతవరకూ వారు అక్కడే ఉండి పరిశీలించగా సమయం ఎక్కువగా తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు లోపు సర్వేను పూర్తి చేయాలని వారు ఆదేశించారు. వారి వెంట తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మునినాయక్, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన..

మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. కుటుంబ సర్వేను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు లేకుండా నిదానంగా 75 అంశాలకు సంబంధించిన వివరాలను పొందుపరచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట అంగన్వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన..

కమ్మర్‌పల్లి : మండలంలోని హసకొత్తూర్, బషీరాబాద్, చౌటుపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులుతో కలిసి పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరును ఎన్యూమరేటర్‌లను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా సర్వేకు సహకరించి, సమగ్రంగా వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. వారి వెంట ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్, పంచాయతీ కార్యదర్శులున్నారు.

కొనసాగుతున్న ఇంటింటా సర్వే..

ఎడపల్లి : ఇంటింటా కుటుంబ సర్వేను పాఠశాలల ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ ధన్వాల్ సర్వేను పర్యవేక్షిస్తున్నారు. ఈ సర్వేలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

సామాజిక కుల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో..

భీంగల్ రూరల్ : మండలంలోని పల్లికొండ, మెండోరా, దేవనపల్లి గ్రామాలలో సమగ్ర ఇంటింటి సామాజిక కుల సర్వేను ఎంపీడీవో సంతోష్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సమాచారాన్ని సేకరిస్తున్న ఎన్యుమారేటర్లు కుటుంబ సభ్యుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: సర్వే నిర్వహిస్తున్న అధికారులు



ఎడపల్లిలో...



భీంగల్ రూరల్‌లో...

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 8 నుంచి 10 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్-19 పోటీలలో బాలికల విభాగంలో జక్రాన్‌పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ పాఠశాల విద్యార్థిని జె.శ్రావ్య పాల్గొని జట్టు ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసి బంగారు పతకం అందుకొని జనవరి మూడో వారంలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్యంటి గంగామోహన్ తెలిపారు. బాలుర విభాగంలో అఖిల్ పాల్గొని కాంస్య పతకం అందుకున్నాడు. సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. చదువుతోపాటు క్రీడలలో క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రీడలు ఆడటం వలన నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మవిశ్వాసం వంటి జీవన నైపుణ్యాలను నేర్పించడంలో సహాయపడుతుందని జీవిత సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం చేస్తుందని అన్నారు. విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాలను సాధించడానికి వారి శారీరక, మానసిక సామర్థ్యాలపై పనిచేసే అవకాశాన్ని పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య



మృతి చెందిన శంకర్

నవతెలంగాణ-మెండోర

జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మెండోర మండల కేంద్రానికి చెందిన కర్న శంకర్ (30) అనే యువకుడు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే అధికంగా మద్యం సేవించి భార్య మాధవి, అమ్మ సావిత్రితో గొడవపడ్డాడు. చనిపోతానంటూ ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఇంటిలోని బెడ్రూంలోకి వెళ్ళి తలుపు వేసుకున్నాడు. రాత్రి 08 గంటల సమయంలో ఇంట్లోని వారు శంకర్ కోసం బెడ్రూంలోకి వెళ్ళి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో సైతం శంకర్ తాగుడికి బానిసై చనిపోతానంటూ పురుగుల మందు తాగాడు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తికి పరామర్శ



పరామర్శిస్తున్న కోటపాటి నరసింహానాయుడు

నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)

మండలంలోని కుకునూరు గ్రామవాసి ర్యాడ చిన్న గంగారాం ఇటీవల గుండె ఆపరేషన్ కాగా సోమవారం ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహానాయుడు సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. చిన్న గంగారాం కొడుకు అబుదాబిలో ఉండగా.. తండ్రికి సహాయ పడాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన కోటపాటి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిని సందర్శించి, గుండెకు సంబంధించిన ఆపరేషన్ కొరకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో 'రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆరోగ్యశ్రీ స్కీమ్ నుంచి గుండె ఆపరేషన్‌కు సంబంధించి పూర్తి ఖర్చులు మంజూరు చేయించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ లింబాద్రి, దుర్గేన రాము, రంజిత్ కుమార్, ప్రేమ్, రఘు తదితరులున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ నుంచి రైల్వే స్టేషన్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ డిచ్‌పల్లి మండల కేంద్రంలోని బాలుర, బాలికల, డిగ్రీ కళాశాలకు సొంత భవనాలను నిర్మించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం విద్యార్థులపై సర్కారుకు ఉన్న వివక్షకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ డిచ్‌పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, రాజేష్, నాయకులు సజన్, రాజేశ్వర్, బన్నీ, కార్తీక్, అక్షయ విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

ఉచిత మహిళా టైలరింగ్ శిక్షణా ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ఆ సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టైలర్ శిక్షణా 30 రోజుల పాటు సాగుతుందని, ఆసక్తి గల 19 నుండి 45 ఏళ్లలోపు వయస్సు ఉండి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువతులకు ఈ అవకాశం ఉంటుందని వివరించారు. శిక్షణకు వచ్చే వారు తమవెంట ధృవీకరణ పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పదోతరగతి జిరాక్స్, ఐదు ఫోటోలు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ తెలిపారు. శిక్షణా సమయంలో భోజనం, హాస్టల్, శిక్షణా పూర్తిగా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. శిక్షణా అనంతరం ధృవీకరణ పత్రం, టూల్ కిట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 08461-295428 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కేజీబీవీ ఘటనపై విచారణ జరిపించండి

- పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుచున్న కర్రె అంజలి అనే బాలిక ఆదివారం తన దుస్తులు ఆరబెట్టుకోవడానికి వెళ్ళగా.. కోతి తరమడంతో రెండవ అంతస్తుపై నుండి కింద పడి ఆసుపత్రి పాలైన ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి తక్షణమే విచారణ చేపట్టాలని పీ.డీ.ఎస్.యూ నాయకులు కోరారు. సోమవారం పీడీఎస్‌యూ నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ.. పాఠశాల భవనంపై నుండి కింద పడి అంజలి అనే 9వ తరగతి విద్యార్థి ఆసుపత్రి పాలైందని, ప్రమాదంలో ఆమె ఎడమ చేయి విరిగి, వెన్నుపూసకు గాయాలయ్యాయని వైద్యులు తెలిపారని అన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ప్రభుత్వ వైద్యశాలలో అమ్మాయి చికిత్స పొందుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారి జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. లేనియెడల పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో అంచెలంచెలుగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజపంథా పార్టీ మండల కార్యదర్శి కిషన్, మహిళా సంఘం నాయకురాలు సత్తెక్క, పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్, దాల్ సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం నవంబర్ 12, 2024 www.navatelangana.com

అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడుదాం

- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-సిరికొండ

సమాజంలో మౌలిక మార్పు కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల స్మారక సభను మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం నిర్వహించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి వి.బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు మార్క్స్ మాట్లాడుతూ.. దోపిడీ పీడనలేని సమాజం కోసం అగ్రభావన నిలిచి అమరత్వం పొందిన నాయకుల జీవితాలు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. పాలకులు మారిన ప్రజల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నాయని వారు తెలిపారు. రైతు, శ్రమజీవి శ్రామికుడు అనునిత్యం దోపిడీకి గురి అవుతున్నారని వారు అన్నారు. సమ సమాజం కోసం అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మల్కి సంజీవ్, నిమ్మల భూమేష్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆజాం కాలనీలో 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని 5వ టౌన్ పరిధిలోని ఆజాం కాలనీలో ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతం నుంచి పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు జరిపారు. అఫ్సర్ అనే వ్యక్తికి సంబంధించిన 30 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తున్న అమీర్ మహ్మద్ అలియాస్ చావూస్‌ను పట్టుకున్నారు. బియ్యంతోపాటు వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అఫ్సర్ అనే వ్యక్తిపై సస్పెక్ట్ షీట్ ఉండగా పీడీఎస్ మాఫియాలో మొన్నటి వరకు కీలకంగా వ్యవహరించారు. 30 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని వాహనాన్ని, డ్రైవర్‌ను 5వ టౌన్ పోలీసులకు అప్పగించారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- పదవ జోనల్ స్థాయి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్

క్రీడలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంజరా గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ జోనల్ స్థాయి క్రీడలను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం క్రీడా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో జోనల్ స్థాయి టోర్నమెంట్ జరగడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తుందని మన జిల్లాలో అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారని బాక్సింగ్‌లో నీకత్ జారినా, హాకీలో యెండల సౌందర్య, ఫుట్‌బాల్‌లో గుగ్లోత్ సౌమ్య, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ.. జిల్లాకు, దేశానికి గర్వకారణమని వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే మొన్న జరిగిన ఒలింపిక్‌లో 140 కోట్ల జనాభా ఉన్న ఇండియా ఒక్క బంగారు పతాకం సాధించలేదని అన్నారు. చిన్నా చిన్నా దేశాలు క్రీడాల్లో బంగారు పతకాలు సాధించాయని, క్రీడాలను ప్రోత్సహిస్తే తప్పకుండా క్రీడాకారులు రాణించి పతకాలు సాధిస్తారని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ జోనల్ స్థాయి టోర్నమెంట్‌లో రాణించి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని, గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకొని నేటి ఓటమి రేపటి గెలుపు కోసం ప్రయత్నించాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. అలాగే నిజామాబాద్ జిల్లాకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు అయిందని 3000 మంది విద్యార్థులు చదివేలా మోడల్ స్కూల్ ఉంటుందని ఆయన అన్నారు.

అలాగే కళాశాలలో విద్యుత్ సరఫరా, టాయిలెట్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వసతు లు మెరుగు పరచాలని ప్రిన్సిపల్ కోరగా త్వరలోనే మెరుగుపరచాలని ఎమ్మార్వోకు సూచించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫస్ట్, నృత్యాలతో అలరించారు. వాలీబాల్ క్రీడను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రెసిడెనయల్ పాఠశాలల రాష్ట్ర కోఆర్డినేటర్ వనిత, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ లలిత, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ హృదయ షీలా తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, మోపాల్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సాయరెడ్డి, భాడ్సి సొసైటీ చైర్మన్ మోహనరెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, అమృత పూర్ గంగాధర్, శ్యామ్సన్, సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మోపాల రైతు సంజీవరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుందని చైర్మన్, సొసైటీ సిబ్బంది ఎల్లావేళలా అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, భాడీసీ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సతీష్‌రెడ్డి, రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజావాణికి 70 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ పీ.శ్రీనివాస్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు

మౌలానా అబుల్ కలాం ఆజాద్

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఘనంగా ఆజాద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నిజామబాద్ సిటీ

దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కొనియాడారు. భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకు న్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి నాగూరావు, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

అబ్దుల్ ఖవికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

- సంతోషం వ్యక్తం చేసిన టీయూ అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖవికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉర్దూ అకాడమీచే పరిశోధన -విమర్శ రంగంలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్‌ను అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అబ్దుల్ ఖవి ఉర్దూ సాహితీ విమర్శలలో చేసిన కృషికి గాను ఈ అవార్డు లభించింది. ఈ అవార్డుతో పాటు 50 వేల నగదు పురస్కారం కూడా ప్రభుత్వం అందజేసింది. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో డాక్టర్ అబ్దుల్ ఖవికి ఈ అవార్డు ప్రదానం చేశారు. డాక్టరు మోహియుద్దీన్ ఖాద్రీ జోర్ పేరుమీద ఇచ్చిన ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుచే ఈ యువ ప్రొఫెసర్‌కు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి గుర్తింపు లభించినట్లు అయింది. గత పదేళ్లుగా యూనివర్సిటీలో వివిధ అకాడమిక్, అడ్మినిస్ట్రేటివ్ పదవులలో సమర్ధవంతంగా పదవుల నిర్వహిస్తున్న అబ్దుల్ ఖవి ఈ ప్రతిష్ఠాత్మక లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకోవడంతో వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి, ఇతర అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ చైర్మన్ తారిఖ్ అన్సారీతోపాటు తదితరులు ఉన్నారు. ఉర్దూ సహాయ ఆచార్యుడు రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక సాహిత్య అవార్డు అందుకోవడం పట్ల యూనివర్సిటీ వీసీ అభినందించారు.

డాక్టర్ అబ్దుల్ ఖవి తన పీహెచ్డీ పరిశోధన నిమిత్తం లండన్ నగరంతో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో వార్తాపత్రికలో తీరు తెన్నుల మీద అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన చేశారు. అనేక ప్రముఖ ఉర్దూ పత్రికలకు సీనియర్ జర్నలిస్టుగా పనిచేశారు. వందలాది సాహితీ విమర్శన ఆర్టికల్స్ కూడా ఉర్దూలో రాశారు. గతంలో డాక్టర్ అబ్దుల్ ఖవి ఉర్దూ అకాడమీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే స్టేట్ ఉర్దూ బెస్ట్ టీచర్ అవార్డు కూడా అందుకున్నారు. తెలంగాణ యూనివర్సిటీ తను అందించిన సేవలకు చేసిన కృషికి గాను యూనివర్సిటీ అధికారులచే బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ పెద్దలకు రాష్ట్ర ప్రభుత్వానికి తనను ఈ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



అవార్డు అందుకున్న అబ్దుల్ ఖవి

తారచంద్ చౌదరి మృతి తీరని లోటు

- నిజామాబాద్ బార్ అసోసియేషన్ జగన్ మోహన్‌గౌడ్
- న్యాయవాది మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

తారచంద్ చౌదరి మృతి న్యాయవాద సమాజానికి తీరని లోటని నిజామాబాద్ బార్ అసోసియేషన్ మల్లెపూలు జగన్ మోహన్‌గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ అధ్యక్షతన సమావేశంలో మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన మృతికి సంతాప సూచనగా నేడు విధులకు దూరంగా ఉండాని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, ఉపాధ్యాయులు పిండం రాజు, న్యాయవాదులు దొంపాల్ సురేష్, జయప్రకాష్ లోహియా, అరెటీ నారాయణ, మనిక్ రాజ్, బాలాజీ, శ్రీమాన్, యూనిస్ ఖాన్, యెర్రం విఘ్నేష్, నగేశ్వర్‌రావు, శివాజీ భోస్లే, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : న్యాయవాది తారచంద్ చౌదరి మృతి పట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షులు పోడేటి శంకర్, ఏజిపి సరసం చిన్నరెడ్డి, సెక్రెటరీ అరుణ్ కుమార్, లైబ్రేరీయన్ సుకేష్, న్యాయవాదులు లోక భూపతిరెడ్డి, రమేష్, జగదీశ్వర్, మోహన్, వకీల్, గణేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

ప్రజలు కులగణన సర్వేలో భాగస్వాములవ్వాలి

పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలు స్వచ్ఛందంగా కులగణన సర్వేలో భాగస్వాములవ్వాలని, ప్రతిపక్ష పార్టీలు సృష్టిస్తున్న అపోహలు నమ్మవొద్దని ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ అన్నారు. సోమవారం సహచర కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్ర నాయకులు మల్లిఖార్జున్ కార్గే, రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో చేపడుతున్న కులగణన సర్వేలో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ సర్వే వల్ల ఇన్నేళ్లు నష్ట పోయిన కులాలకు, జనాభా ప్రతిపాదితన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ చెప్పినట్టు 50శాతం రిజర్వేషన్ కోటాను తీసేసి రిజర్వేషన్లు పెంచటం జరుగుతుందన్నారు. దీని వల్ల విద్యా ఉద్యోగాలల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెరిగి న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం చేశారని స్థానిక సంస్థల్లో 34శాతం ఉన్న రిజర్వేషన్లను 18శాతం తగ్గించి వేల మంది బీసీలను సర్పంచ్, ఎంపిటిసి, ఎంపీపీ, జడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్‌లు కాకుండా దూరం చేసిందని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ కుల గణన చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం పరిమితిని తొలగించి జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు పెంచుతామంటే బీఆర్ఎస్ పార్టీ ఎందుకు భయపడుతుందో, అబద్దాలు ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సర్వేను బహిష్కరించాలని చెప్పటం బీఆర్ఎస్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు వ్యతిరేకమని స్పష్టం అయిందన్నారు. బిజెపి పార్టీ వారు కూడా ఈ సర్వేను బహిష్కరించమనటం వారి పార్టీకి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలపై ఉన్న వైఖరి స్పష్టం అయిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఓసిలకు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చినప్పుడు అన్ని పార్టీలు మద్దత్తు తెలిపాయని, కాని నేడు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూర్చేందుకు వారికి న్యాయం దక్కేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు బట్టు శంకర్, మీసాల రవి, ప్రధాన కార్యదర్శులు షైక్ పాషా, ఉస్మాన్, చిలువెరీ శ్రీకాంత్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల కిషన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

న్యుమోనియాపై మెడికవర్‌లో అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ హాస్పిటల్‌లో సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడారు. ఈ సమావేశంలో డిఎంఎస్ డాక్టర్ యజ్ఞ, ఆసుపత్రి హెడ్ స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఎం.శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. మూడవ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. అనంతరం జాతీయ సాధన సర్వే, పరీక్ష పత్రాలను ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జంగం అశోక్, సిఆర్పి నాగేష్, ఉపాధ్యాయులు హరికృష్ణ, సంతోష్ కుమార్, విజయలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వృద్ధుడు మృతి

- కేసు నమోదు


నవతెలంగాణ-ఎడపల్లి

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ అందించిన సమాచారం ప్రకారం.. మండలంలోని ఎంఎస్‌సి ఫారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసిం(71) అనే వృద్ధుడు సోమవారం తన ఇంటి పక్కనే కాలకృత్యాలు తీర్చుకోవడానికి పక్కనే ఉన్న రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీ కొట్టడంతో మహమ్మద్ ఖాసిం మృతి చెందినట్టు రైల్వే స్టేషన్ మేనేజర్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సెంట్రల్ లైబ్రరీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ-నిజామబాద్ సిటీ/భీంగల్ రూరల్

ఖాలీల్‌వాడిలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు ధన్‌పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్ల, నిధులు, నియామకాలు అనే నినాదంతో అని తెలిపారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపెట్టి, నిరుద్యోగులను ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. యువతలో నిరుద్యోగత తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ అంతరెడ్డి రాజారెడ్డి, బీజేపీ నాయకులు శివునూరి భాస్కర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

భీంగల్ రూరల్ : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మండలంలో కొలువైన లింబాద్రిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని సోమవారం దర్శించుకున్నారు. శ్రీవారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. అలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయం ప్రత్యేకతలు ఎమ్మెల్యేకు వివరించారు.

నాణ్యత లేకుండా భోజనం

- బాలికల హాస్టల్ వార్డెన్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని బీసీ ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్‌పై ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేసినట్టు బిసి విద్యార్థి సంఘం జిల్లా సెక్రెటరీ డీ.శేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ వార్డెన్ సమయపాలనకు రావడం లేదని, హస్టల్‌లో ఉండడం లేదని తెలిపారు. భోజనానికి సంబంధించి మెనూ ప్రకారం పెట్టడం లేదని, ప్రతిరోజు పప్పునీరు, నాసిరకంగా నాణ్యత లేకుండా భోజనం పెడుతున్నారన్నారు. పిల్లలను కూడా ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పిల్లలు వార్డెన్ రూమ్‌కి వచ్చి తమ సమస్యను చెప్పుకుంటే చిన్నపిల్లలు అని చూడకుండా కొడుతున్నారని సూచించారు. పిల్లలతో కూరగాయలు కోయించడం, గదులను శుభ్రం చేయడం వంటి పనులను హాస్టల్లో ఉండే వర్కర్లతో కాకుండా విద్యార్థులతో చేయిస్తున్నారని తెలిపారు. సాయంత్రం సమయంలో పిల్లలకు ఇవ్వాల్సినటువంటి స్నాక్స్ కూడా ఇవ్వడం లేదని వివరించారు.

క్షత్రియ కళాశాల సమీపంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని క్షత్రియ కాలేజ్ సమీపంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కాలనీలో వోల్టేజ్ సమస్య ఉందని స్థానికులు లైన్మెన్ సంతోష్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. లైన్మెన్ ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. దీంతో అధికారులు సోమవారం 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ వర్క్ తొలగించి 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అందిస్తామని ఏడిఈ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ హర్షిత రెడ్డి, సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ దివ్య, లైన్మెన్ సంతోష్, ఏఎల్ఎం జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణనను అడ్డుకుంటే ఎవరినీ వదలం

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీసీ కులగణన సర్వేను అడ్డుకుంటే ఎవరినీ వదలబోమని, బీసి కులగణనను అడ్డుకునే నాయకుల ఇంటిముందు ధర్నాలు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీ కులగణన చెయ్యడానికి వస్తున్న ఎన్యుమరేటర్లకు, అధికారులకు సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేస్తుంటే కొంత మంది అగ్రవర్ణాల పార్టీల నాయకులు అవాకులు చవాకులు వాగుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. అటువంటి నాయకులను నడిరోడ్డులో నిలదీస్తామని తెలిపారు. బీసీ కుల గణన ప్రతి బీసీ పౌరుడి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో బుస్స ఆంజనేయులు, కరిపే రవిందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పద్మశాలీల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తా

నవతెలంగాణ-ఎడపల్లి

పద్మశాలీల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పులుగం హన్మాండ్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పులుగం హన్మాండ్లును జానకంపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి బోకేను అందజేశారు. కార్యక్రమంలో ఓం ప్రకాష్, జిందగీ రాజు, నరసయ్య, రవి, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

